శ్రీ భ్రమరాంబా సమేత శ్రీ మల్లేశ్వరాయనమః.

శ్రీరామచంద్ర గురుపరబ్రహ్మణేనమః.

శ్రీ కాకాని శివ శతకము

తోకచిచ్చు వేంకటవ్యలరాజదాస

విరచితము

విశ్వనాథ వేంకటేశ్వరకవి

పరిష్కరించినది

గుంటూరు, శ్రీలూకా పెద కాకాని నివాసులును

ఆలపాటి నాగయ్యగారి కుమారుడును

వెంకట్రామయ్యగారి ద్రవ్యసహాయమున

ముద్రితము

13602 1942.

శ్రీ భ్రమరాంబా సహిత మల్లేశ్వరాయ నమః

కాకాని శివశతకము

శ్రీ వారణాశి సమమగు
పావన కాకాని భక్త పరిపాలన స
ద్భావమున నమ్మితిని, నను
గావవె యో దేవదేవ! కాకానిశివా

క. శ్రీరజతగిరి విహారా!
మారారీ! పరమభక్తమానసచోరా
పారావార గభీరా!
కారుణ్యనిధాన! దేవ! కాకాని శివా.

క. రారా గౌరీనాయక!
రారా గణరాజజనక! రారా శంభూ!
రారా అలాటనేత్రా!
కారుణ్యనిధాన! దేవ! కాకాని శివా. 3

క. కోరికతో నినువేడగ
మారాడక వరము లీవె మంగళశేషా!
యేరీ నీ సరి వేల్పులు?
కారుణ్యనిధాన దేవ! కాకాని శివా. 4

క. ధీరుండగు రఘురాముడు
కోరిన వర మొసగు; నీవు కోరక మునుపే
భూరిసుఖ మొసగుదువు భళి
కారుణ్యనిధాన దేవ! కాకాని శివా, 5

కం. కోరితి నీ పదములు నే
గోరగ లే దన్యసుఖము కుజనవిదూరా!
కోరినవరముల నొసగవె
కారుణ్యనిధాన దేవ! కాకాని శివా. 6

కం. మీరను మీ పదభక్తిని
మీరఁగ దా బుధులయాజ్ఞ మేలుగ నెపుడున్
సారాచారవిచారా!
కారుణ్యనిధాన దేవ! కాకాని శివా. 7

కం. నేరము లెంచకు నా యెడ
నేరములే తోచుచుండు నిక్కముగా నే
నేరక నేరము నేయుట
కారుణ్యనిధాన దేవ! కాకాని శివా. 8

కం. సురవర శుభకర, పురహర
గిరిరాడ్దాచిత్తచోర! గీర్వాణనుతా!
పరమాత్మ వరద శశిధర
కరుణాలయ దేవదేవ! కాకాని శివా. 9

కం. పరమక్ష్మాపాసీరధి వని
దరిజేరితిఁ బోర్విమయ్య దానవకైత్రా!
పరదైవంబుల గొల్వను
గరుణాలయ దేవదేవ! కాకాని శివా. 10

కం. హరహర యని స్మరియించిన
బిరబిర పాపములు పాయు విశ్వేశ! నినుఁ
మరచి యొక క్షణము నుందునె?
కరుణాలయ దేవదేవ! కాకాని శివా. 11

కం. వరదా! నీ దరిఁజేరితి
గరుణను నన్నుఁ గావుమయ్య కారుణ్యనిధీ!
దరిఁజేర్పు నీదె భారము
కరుణాలయ! దేవదేవ! కాకాని శివా. 12

కం. పరమును భాగ్యం బీవే,
సిరి సంపద సౌఖ్యములును జీవము నీవే
మరు గేల సర్వ మీవే
కరుణాలయ దేవదేవ! కాకాని శివా. 13

కం. పరిపూర్ణపరబ్రహ్మమ!
పరమాత్మా! పరమధామ! పావన నామా!
పరిపూర్ణ సుగుణశేఖర
కరుణాలయ దేవదేవ! కాకాని శివా. 14

కం. ఊరగేంద్రభూషణరిబులు
కిరిచర్మము మేనఁ దాల్చి గంగను దలపైఁ
గరమున దిగ్శూలమ్ము గొని
గరకంఠా! రార! దేవ! కాకాని శివా. 15

కం. నానావిధజపతపములఁ
బూనియు నిన్నుఁ గానలేతి భూతేశ! ధృతిక్
జ్ఞానము నిల్పుకె, సంస్కృతి
కానన వైశ్వానరుండ! కాకాని శివా. 16

కం. ఎన్నెన్ని జన్మములలో
యిన్నా! నరజన్మ మొరికె నానందముతో
నిన్నే మఱిమఱి చూచెదఁ
గన్నారఁగ దేవదేవ! కాకాని శివా. 17

కం. నిన్నుఁ గనలేక మదియుం
దెన్నో కోరికలచేత నెసగుచు నుంటిన్
పన్నగభూషణ నన్నున్
గన్నందుకు గావు దేవ! కాకానిశివా. 18

కం. నే నెందు నుండి వచ్చితొ
యే నెవరో? యేరిపలన నిలఁ గలిగితినో?
యే నీవాడ దెలిసి, నఘ
కానన వైశ్వానరుండ! కాకానిశివా. 19

కం. నే నున్నవఱకు నేనే
యేను వదల నీకె యగొదు, నీ కా మధ్యన్
బూనికి ప్రకృతి మెలంగెను
గావన లేకుంటి నిన్నుఁ గాకానిశివా. 20

కం. నినుఁ బొగడ నేర్పు లేదిఁక
నిను దెలిసెడి తెలివిలేదు నీలగళా! యిం
కను నేగతిఁ గాచెదవో
ఘనభక్తావన మహోత్స! కాకానిశివా. 21

కం. ననుఁ గాచు నీదెభారము
కనుగొంటిని భక్తపాల! కరుణాంభోధీ!
యనుమాన మేల నా యెడ
గనవే యో దేవదేవ! కాకానిశివా. 22

కం. తను దేసిన దోషములను
మన్నమున నెంచుటయు ధర్మమా? విశ్వేశా!
నినుకను బూనక దయతో
గనవే కడ దేవదేవ! కాకానిశివా 23

కం. వినఁ జెవులుఁ గనఁగఁ గన్నులు
ఘనముగ స్తుతిసేయ నోరు గలిగియు మనుజుల్
నిను నెంచ రేమిపాపమొ
కనుమా! యో దేవదేవ! కాకానిశివా. 24

కం. మన సయ్యది వ్యష్టిచారిణి
యనువుగ నిందిర్రియము లన్ని యజ్ఞానమునఁ
జనవుగ బడదోర్రియును నరుఁ
గనుమా! యో దేవదేవ! కాకాని శివా. 25

కం. ఆనయము నీ మృదుపదములు
మనమున ధ్యానించునట్టి మది నిశ్చలతఁ
బొనరఁగ దయసేయుము దయఁ
గనుమా! యో దేవదేవ! కాకాని శివా. 26

కం. జనకా! నీ దయకును నే
ననుదినమును జూచుచుంటి నార్తశరణ్యా!
ననుగావ నీదె భారము
కనవే! యో దేవదేవ కాకాని శివా. 27

కం. దనుజులఁ బరిమార్చియు మును
ఘనముగ నిర్జరుల కెల్లఁ గడు సంతోషం
బును నీయలేదె దయతో
గనుమా! యో దేవదేవ! కాకాని శివా. 28

కం. దీనజనపాప మడఁపఁగఁ
బూనికతోఁ దారకమును బోధించియు బ్ర
హ్మానంద మొసగు చుందువు
కాణగజే దివ్యపురుష! కాకాని శివా. 29

కం. నే నేమి యెగ్గుజేసితి
గాని నీ కరుణ సుంత గనుబడ లేదే
యీ నాడైనను నొసగుము
జ్ఞానమయా! వేడుచుంటిఁ గాకాని శివా. 30

కం. మానసవాక్కాయంబుల
మానక పి సేవఁజేతు మహనీయగుణా!
దీనజనావన! దీనుఁడ
గానగరా! దేవదేవ! కాకాని శివా. 31

కం. ఎన్నో దినములనుండియు
సన్నుతి చేసినను సుప్రసన్నతఁగనవా?
మున్నేమిచెసితిని నా
కన్నులఁ గనబడవదేల? కాకాని శివా. 32

కం. పన్నగభూషణ! హరహర
యన్నంతిసె పాపమంత హరియించును సుమా
నన్నేల జాగదేలా?
కన్నారగ గాంతు రాశ కాకాని శివా. 33

కం. తృణమైన మనివకయ నిను
మనసారగ గొల్చుచుంటి మానాథసఖా!
గుణములు నాయెడఁ గుదురక
గణపతిగురు దేవదేవ కాకాని శివా! 34

కం. పనిబూని వేడ నేరమ?
పని గల్గినవారు వేడఁ బరుగిడిపోవే?
పని యేల నిన్నుఁ గనుటే
కనవే భవ దేవదేవ కాకాని శివా. 35

కం. దీనదయాళుడ వీ వని
దీనతతో వేడుచుంటి దితిసుతవంద్యా!
దీనతఁ బాపుము భవహర
కానగరా దేవదేవ! కాకాని శివా. 36

కం. కామాదర్యరిషడ్వర్గము
స్వామీ! నినుఁ జెలియాపు సరగున వానిఁ
నీ మహిమ దూర మంపుము
కామారీ దేవదేవ కాకానిశివా. 37

కం. కామాంధకారమున నీ
ప్రేమామృతచరిత గనక చేలను నైతిఁ
నీమాడ్కి నంతువో దయ
కామారీ దేవదేవ! కాకానిశివా. 38

కం. పామర గుణములచే నీ
కోమలపదపంకజముల గొల్వగలే కేఁ
గామకుడ నైతి నకటా
కామారీ దేవదేవ! కాకానిశివా. 39

కం. నా మనము నీదు పదముల
నేమరకయ నిల్పు సతము హేరంబపితా!
పామరుడని మది నెంచక
కామారీ దేవదేవ కాకాని శివా. 40

కం. భ్రమ వడలి సర్వవిధముల
సమబుద్ధిని నిన్నుఁ గొల్వ సకలసుఖములఁ
అమరుగద యమరవందిత!
కమలాసనవంద్య! దేవ! కాకానిశివా. 41

కం. యమనియమాదుల నెఱుగను
గ్రమముగ భక్తియును జెలియఁ గరుణాసింధూ!
భ్రమలోనఁ దగిలి కొలిచితి
కమలోదరమిత్ర! దేవ కాకాని శివా. 42

కం. స్వామీ! నీ కంటెను నీ
నామం బత్యధిక మంచు నాకు ధ్రువిసె నే
నే మందు నామమహిమను
కామహరా! దేవదేవ కాకాని శివా. 43

కం. ఆవయుఁబుట్టి, యరోగత
వ్రవిమల మగు నెఱుక, బుద్ధి బల మొసగితివో
నవినాశిపదవి నీయఁగ
కవిపోషా! నాగభూష! కాకాని శివా. 44

కం. నీవే మూతయు భ్రాతయు
నీవే నా యంతరాత్మ నీవే సుఖముల్
నీవే సర్వశ్రేయము
గావవె యో దేవదేవ కాకాని శివా. 45

కం. భావము పరికింపగలే
దీవిధముగ జూడ గన్ను లిలఁ జాలవు పో
పావనచరితా! కరుణను
గావవె నను దేవదేవ కాకాని శివా. 46

కం. దేవా! కరుణాలయుఁడవు
గావా? నాయెడల నింత కఠినత యేలా!
పోవవె భక్తజనాళిని
గావవె నను దేవదేవ కాకాని శివా. 47

కం. నీవే రక్షకు డనుచును
భావంబున నమ్మియుంటి పరమమునీంద్రో
క్తించితి దీనుల మొఱ విని
గావవె నను దేవదేవ కాకాని శివా. 48

కం. మృత్యువురా మార్కండుడు
మృత్యుంజయ యంచు గొల్వ మృత్యువు నపుడే
వ్యర్థస్తముగాఁ జేయవె
కాత్యాయని పాణినాథ! కాకాని శివా. 49

కం. సత్యము జపమును దపమును
నిత్యము జరుపంగ లేక నిను వేడితి నో
సత్యస్వరూప! పోవుము
కాత్యాయని పాణినాథ! కాకాని శివా. 50

కం. సంతానము లే దనుచును
చింతించియు నిన్ను వేడ శిష్యుం బీవే
యెంతో దయరాశివిగద
కంతువరా! దేవదేవ! కాకాని శివా. 51

కం. ప్రతినిమిషంబున నిను గన
మతియందు దలంప నీమ మాయయు నెంతో
నతలపతలమును జేయును
గతి యెవ్వరు నీవుదక్క కాకాని శివా. 52

కం. సతతము నీవే శరణని
యతితోషిత నమ్మియుంటి నార్తావన నా
మతి కాంతి జేయవే స
ద్గతి యెవ్వరు నీవు దక్క కాకాని శివా. 53

కం. సర్వము నీ కృప యంచును
సర్వోత్తమ! తెలిసికొంటి సజ్జనరక్షా!
సర్వసమత్వం బీవే!
గర్వము పోదోలి పోవు కాకాని శివా. 54

కం. సర్వము నీపై వెలుగుచు
సర్వంబున కంటకుండి సర్వజగంబుల్
పూర్వహిత నేలుచుండవె
గర్వము పోదోలి పోవు కాకాని శివా! 55

కం. సర్వేశ సర్వరూపా
సర్వజ్ఞా! సర్వరక్ష! సర్వార్థాకా
సర్వం బీవని గంటిని
గర్వము బోదోలి ప్రోవు కాకాని శివా. 56

కం. పాపాత్ముల పాపంబుల
బాపుటకై యవతరించి బహుపాపాత్మి
బాపి పవిత్రుల జేయవె
కాపాడగ నీకె తగును కాకాని శివా. 57

కం. ఆపదలోనుంటి హరా!
ఆపదలను బాపువాడ! యవ్యయ! దేవా
ఆపుమ యాపద లెల్లను
గాపట్యములేని దేవ కాకాని శివా. 58

కం. అందున నిందున మధ్యను
సందును లేకుండి వెల్లు సత్సంకల్పా!
సందేహించక పోవుము
కందర్పునిహరియయ్య కాకానిశివా. 59

కం. వందనము నీకు విశ్వా
వందా! నందితమునీంద్రనవహృత్కం_దా!
వందనము! దేవవందిత
కందర్పవిభూత హరణ! కాకాని శివా! 60

కం. సందేహింపకు నాయెడ
సందేహము లున్న జెప్పు సంపాదిని నా
యందున దోషము గలదే
కందర్పుని గెలిచినట్టి కాకాని శివా. 61

కం. ఎందాక నిన్ను వేడుదు
నెందుకు నాయెడల నేర మేమున్నదయో!
యిందుధర! చండికేశ్వర
కందర్పుని గెలిచినట్టి కాకాని శివా. 62

కం. నీదయకు బాత్రుడను నే
గాదా! నాలోన భక్తి, జ్ఞానము లేదా
లేదే సద్దయ నీయెడ
కాదా నీవాడ! దేవ! కాకానిశివా. 63

కం. వేదాతీత పరాత్పర
వేదోద్ధారక సుధీర వేదవిచారా!
లేదే నాయెడఁ గపటము,
కాదా! యో దేవదేవ కాకానిశివా. 64

కం. ఫాలాక్ష ! నిత్యభిక్షా
పాలించగ నీకె తగును పామరశిక్షా
పాలించు జగద్రక్షా
కాలుని మద మణఁచి నట్టి కాకానిశివా. 65

కం. కలనై నను గనబడవే
కలిదోషము లెన్ని యున్న కల్మషహరణా
యిల నిన్ను స్మరణ జేసిన
కలుషావళి యుండు నెట్లు కాకానిశివా! 66

కం. కలిసుఖము తిరముగాదే
సలలితమగు నాయు వనిన జలబుద్బుదమే
యిల నెంచఁ గలకు సమమే
కలికల్మషహరణ! దేవ! కాకాని శివా. 67

కం. పలు విధములఁ బార్థించిన
బలుకవు, పలికినను పరువు భంగం బగునే
పలుకుము నెల తల వాలిగొడు
కలుషహరా దేవదేవ! కాకాని శివా. 68

కం. బాలకుడని నీ మదిలో
జాలియు గనుపించ దేర? జగదాధారా!
కాలము వ్యర్థము చేయకు
కాలుని బలిగొన్ని దేవ! కాకాని శివా. 69

కం. నీదరి జేరిన వారల
గాదనకయ గాతు వనుచుఁ గవివరు లెంతో
మోదమున బల్కి_ రహహా
కాదా యో దేవదేవ! కాకాని శివా. 70

కం. మాయది సంసారం బని
మాయదియే సకల మంచు మది నిశ్చలతన్
జేయక మృత్యుంజయ నినుఁ
గాయజహర నమ్మియుంటిఁ గాకాని శివా. 71

కం. మాయ నిజమ్మును దెలిసియు
మాయకు లోబడుటయేల మాయవిదూరా
మాయిక నీమాయ దెలిసె
ధ్యాయముగా నమ్మినాడఁ గాకాని శివా. 72

కం. కులమును రూపము విద్దెయు
కలభోగము లున్న పిలకంధర నీపై
సలలితభక్తియు లేకయు
గలదే కథ యేరికైనఁ గాకాని శివా. 73

కం. కష్టము వచ్చుట సుఖముకె
కష్టము ధరియింపజాల జ్ఞానాతీతా!
కష్టసుఖంబులు సమముగ
కష్టము లేకుండఁజేయు కాకాని శివా. 74

కం. ఈశా! నీవాడను స
ర్వేశా! నీ పాదభక్తి నిడవే యెపుడుఁ
ఆశాపాశము లణచియుఁ
గాశీపతి కావరాక కాకాని శివా. 75

కం. పశువులవలె నింద్రియములు
వశపడక యనుక్షణంబు పైరము బూనెఁ
బశుపతి నను మన్నింపక
కసిబూనకు దేవదేవ! కాకాని శివా. 76

కం. ఫల కాంక్ష రహితులై నిను
దలచినచో జన్మ గలదె? దానవధంగా!
యిల మాయ దుర్గించ నీకగ
కలుషమురా! దేవదేవ! కాకాని శివా. 77

కం. నీయందు భక్తి శ్రద్ధయు
నీ యర్మిలిభక్తజనుల నెయ్యమును సదా
నాయందు దయను గల్గియు
ధ్యాయముగా నావుమయ్య! కాకాని శివా. 78

కం. కోరెదు కోరిక లేదిక
గౌరీసతిగూడి మదిని కారుణ్యమునన్
జేరి నివసింపు; నీ కృప
కారుణ్యాలయ సురేశ! కాకాని శివా. 79

కం. ఎల్లసుఖంబులు నీ దయ
వల్లను పరిభవించునంచు వాస్తవ మని నా
యుల్లమున దెలిసె గనునది
కల్లని నీ దయను గంటిఁ గాకాని శివా. 80

కం. శ్యామలనాథా! నీ కృప
శ్యామలసుందరుని జనకజాపతిచరితన్
ప్రేమను వర్ణింపగ దు
ష్కామవహారా! కంటి, దేవ! కాకాని శివా. 81

కం. హరిహరుల కభేదంబని
హరహర నీ దయను గంటి యజ్ఞానదశన్
ఇరువురకు భేద మెన్నితి
గరుణను మన్నింపుదేవ! కాకాని శివా. 82

కం. శ్రీరాముదయను గోరెడి
వారలు మున్ముందు నో శివాయని నిన్నున్
నోరార ననినఁ జాలును
కారుణ్యాలయ సురేశ కాకాని శివా. 83

కం. మనసే రాజని తలచిన
మనసే బహుమాయ జేయు మాయయు దిల్పన్
మన సెంత మహిమగలదో
కనజాలను దేవదేవ! కాకాని శివా. 84

కం. ధరణిని రత్నము గనిలో
నరయగ మృచ్ఛాదనమున నగుపడని విధిగా
పరజీవాత్ముల నెఱుగము
కరకరి మాయాభిగుప్తి గాకాని శివా! 85

కం. కామకుడని మది నెంచక
కామము పోదోలి నన్నుఁ గావుము తండ్రీ!
కామాది విషయదూరా!
కామితఫల మొసగు దేవ! కాకాని శివా. 86

కం. నీదరి జేరిన వారల
కాదనకయ గాతు వనుచు గవివరు లెంతో
మోదమున బలికి రహహా
కాదా? నీ వాడనంటి కాకాని శివా! 87

కం. జడిపింప బోకు జనకా!
జడిపింపగ గుండె యదరు సర్వజ్ఞ! యికన్
జడియ కని యభయ మీవే
కడుభక్తుల బ్రోచు దేవ! కాకాని శివా! 88

కం. మాయను దాటగ నాకును
పాయము బోధింప నెవరు? పావనచరితా!
మాయకు పతి వీవే యని
భాయముగా నమ్మినాడఁ గాకాని శివా! 89

క. హరహర శంభో యని మును
సురవిభునిసుతుండు పొగడ సుస్థిరపరమున్
మురిపెమున నొసగవే భళి
కరుణాలయ! దేవదేవ! కాకాని శివా! 90

క. శ్రీరఘురామునియందలి
ప్రేమను నర్ధాంగియైన ప్రియశ్యామలనున్
దీమమున బడలితివి భళి
కామహరా! నీకె తగును గాకాని శివా. 91

క. హరినామములు సహస్రము
సరియగు శ్రీరామ యనిన జాలు నపర్ణా!
పరమ రహస్యం బిది యని
కరుణను బోధింప లేదె? కాకాని శివా. 92

క. శ్రీరామచరిత పూర్తిగ
సారమటన్ గౌరి కోర సంశయము విడన్
మేరగ భక్తిని దెలిపిన
కారుణ్యాలయ! సుధీర! కాకాని శివా. 93

క. క్షీరాంబుధికి సమంబగు
శ్రీరామునిలీల లెంచ శివ! నీకె తగున్
గౌరీమనోభిచంద్రమ!
కారుణ్యాలయ సుధీర కాకాని శివా. 94

క. ఈ శతకము పఠియించిన
వాక్సిద్ధి వినఁ బరమపదవి లభ్యం బగునన
ట్లాశీర్వదించి పోవుము
కాశీ సమమైన పెద్ద కాకాని శివా. 95

కం. వాలాగ్ని ఆప్పదాసుడ
ఫాలాక్ష! నీదు పాదభక్తియు నిపుడే
జాలము నేయుక యొసగుము
కాళుని స్తుతి గొన్న దేవ! కాకాని శివా. 96

కం. వేదార్థ తత్త్వరూపా!
శ్రీ దయితునిమిత్త! శేముషీవత్సలా!
రోదోంతరాళపూరిత
ఖాదిమహాభూతనుమూర్తి! కాకాని శివా. 97

కం. ఎన్నమ్మిన వారలఁ బో నీచెడు
కమ్మని దొరవౌట నన్నుఁ గావుమటంటిఁ
బమ్మతల దీయుదేవర
కమ్మశివులతు గొంగ ! సామి! కాకాని శివా. 98

క. చలిమల యిలుగలిగియు నా
చలిపెల్లల దొరను దలను సవరించిన యో
చలిమల కూరిమి యల్లుడ!
కలిమియు లేమియును లేని కాకాని శివా! 99

కం. ధర యువ సంవత్సరమున
బరగఁగ గార్తికిక శుక్ల పక్ష దశమియుఁ
బరమ శుభ దివసమున స
త్కరుణను మత్కృతిని గొనుము కాకాని శివా. 100

కం. మంగళము మహాదేవా!
మంగళమ్మునుమామహేశ మహనీయగుణా!
మంగళము మోక్షదాయక
గంగాధర దేవదేవ! కాకాని శివా. 101

శ్రీ పార్వతీ పరమేశ్వరాయ నమః.

కీర్తన

1. ఘనులార చూతాము రండి !
కాకాని మల్లేశ్వరుని కరుణ బొందుదమండి.
॥ఘనులారా॥

పనియేల మా కనుచు బల్క—ంగవద్దండి, పని లేనివా
రెవ్వరండి – అయ్యో పనిదీరలేదె సుమండి, చాల
పనులున్నవని దెలియరండి – యెన్ని పనులు గల్గిన
దీర్చు పార్వతీశ్వరుడండి. ॥ఘనులారా॥

2. చుట్టుపాకిలాలు, సొగసైన పంగిట్లు, అట్టివా
సంబైన గుళ్లు – నేలమట్టముగ గట్టిన పరుపుర్లు,
చాల గట్టించిపెట్టి చావిట్లు – నిజమా పట్టణమున
గలవు పరిశుద్ధమగు నీళ్లు. ॥ఘనులారా॥

3. ప్రతియాదివారమున అతిభక్తిగాను, దంపతులెంతో
ప్రదక్షిణములు – జేసి, మతిదీర మహదేవ పదములు
నమ్మి గతి నీవె యనగ కోరికలు – దీర సతతము
సుఖముగ నుందురి, సద్భక్తితో జనులు॥ఘనులారా॥

4. గోవులమందల గొర్ల – దేవు సన్నిధి ద్రిప్పి, కావాలి
యని మొక్కువారు – గలి పోవాలియని దిరుగు
వారు, సంతు కావాలి మా కనెడివారు, చీమ
పోవుటకు వీలగున – భావోద్రేకం బమరు. ॥ఘను॥

5. గుంటూరువకు రెండు – కోసులు దూరమునుండు
యింటింట శివ పూజలుండు – వెంట వెంటనె
మోటార్లు వచ్చుచుండు – వీధు లెరిట దుకాణంబు

లండు – ఆవహా, కంటకములన్ని, నంటి కర
కంతుండు. ॥ఘనులారా॥

6. తనువు నిత్యముగాదు, ధనము సత్యముగాదు, మనతో
వచ్చునదేది లేదు – సర్వమును దెలియ శాశ్వతము
గాదు – వినుడు తను దెలియనిదె, ఘనము గాదు –
గనుడు కనులున్నందుకు సార్థకము మనకు
చేకూరు. ॥ఘ॥

7. సకల దోషముల సజ్జనులు వచ్చుదు రండి – సకల
వ్యాధులు పోవునండి – భీమ, లకు సంతుయిచ్చు
నమ్మండి – భక్తులకు వరము లొసగు, సుమండి –
గనుడి ఒకసారి దర్శించ, ఉండవు పాపమ్ము లండీ.

8. ఆలయమునకు మందు, యానందమును దెందు, ఆ
దాసవరుల పసందు – ఆవహా ఆనంది సుందర మే
మందు– బహుగ స్త్రీలెంతో పూజింతురి మందు–
ధ్వజము తలయెత్తి చూచుటకు తరముగా దేమందు.
॥ఘనులారా॥

9. అంగనా మణులెల్ల, ఆదినారం బెంతో – పొంగళ్లు
జేసి మరంత – అతిథు, లంగని పిలచియు వింత –
మధులు, ప్పాంగ ఓగిరమిచ్చి చింత – బాసి, గంగా
ధరుని చెంత, గలిసి వేడుదు రంత. ॥ఘ॥

10. ప్రణవ నాదము లిచ్చు, భళిర ఘంటలు మ్రోచ్చు –
ప్రణుతి జేసిన మదికి నచ్చు – వాటి,గణుతింప లేరవ
వచ్చు, ప్రభల, ఘనత యేమని చెప్పవచ్చు – చాల
వినుతింప రానట్టి వృషభంబులే వచ్చు. ॥ఘ॥

11. పండరినాథా వికల, పాండురంగాయంచు - పండరి భజనలు సేయువారు-భక్తినిండా రాముని గొల్చువారు - భారత జండా పతాకాల భారు - కనుల పండుగ నుండు బృందాభజనలు భారు. ॥ఘ॥

12. సకలజీవుల మరణ సమయమందున ముక్తి ప్రకటముగ తానివ్వనెంచి - శ్రీ తారకముకర్ణమున కటాక్షించి - జీవులకు మోక్షమిచ్చు నెన గుంచి- మీరు ప్రకృతి వలలోబడక పరమె స్థిర మనియెంచి ॥ఘ॥

13. గాలిసోకినవారు, కనులనొప్పులవారు - ఆలి సుఖములు గోరువారు - దీర్ఘ, కాలము వ్యాధుల బాధ వారు - కడుపు, శూల గాధల చెందువారు - స్వామి, యేలకావవె మమ్మునివె ముడుపులనువారు ॥ఘనులార॥

14. ధనము ధాన్యము గోరు, తగునులచ్చల లేరు తనయులు కావలనెడువారు - వినుడు, తను వారోగ్యము గోరువారు - గనుడు, మునుజన్మ వలదనెడువారు - చనుడు మనసార సేవింప, మహదానందంబమరు. ॥ఘనులార॥

14. వర కైలాసమునుండి, కరుణారసము మీర ధర కాకానీపురము చేరి - చాల, సిరులొసగుచుండె కామారి - శీత, కరధారి త్రిపురసంహారి - సతము వర వేంకటప్పలాజి పోష గిరిచారి. ॥ఘనులార॥

ఈ కవిచే రచింపఁబడి

అచ్చు వేయింపఁబడిన గ్రంథములు

1. శ్రీరామరామశతకము
2. శ్రీకరపండరీనాథ శతకము
3. శ్రీవేంకటేశ శతకము
4. మాధవదాస చరిత్ర) సంపూర్ణము
5. సులోచన (హాస్యకథ)
6. భట్టినామధేయకల్యాణము (హాస్యకథ)
7. శ్రీమదాంధ్ర భాషాస్త్రీదాస్యశ్రామాయణము

అచ్చు కానున్న గ్రంథములు

8. మాధవ [illegible] శతకము
9. [illegible]

పాఠకులు,—

సంతగుడిపాడు,

గుంటూరుజిల్లా

సుబ్బారావుపేట తాలూకా,

(డిటో పోస్టు)

బెజవాడ: ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాలయందు

అయ్యంకి వేంకటరత్నం పంతులు (M. Sc) చేతనే

ముద్రితము.